ABN ఆంధ్రజ్యోతి

ప్రజాపాలన విజయోత్సవాలు

# మెట్రో స్టేషన్లలో తెలంగాణ తల్లి చిత్రపటాలు, ఫ్లెక్సీలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైల్ ఆధ్వర్యంలో మెట్రోస్టేషన్లలో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 25 మెట్రో స్టేషన్లలో ప్రభుత్వం కొత్తగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' చిత్రపటాలు, ఫ్లెక్సీలు, బోర్డులను ఏర్పాటు చేసినట్లు హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు మెట్రో స్టేషన్లలో ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు మెట్రో రైల్ రెండో దశ ముఖ్యాంశాలు తెలియజేసేందుకు స్టేషన్ల కాన్‌కోర్స్‌లు, ప్లాట్‌ఫారాలపైన స్టాండ్‌లు, ప్రధాన మార్గాల్లోని మెట్రో పిల్లర్లకు హోర్డింగ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏడాది కాలంలో ప్రభుత్వ విజయాలు, మెట్రో సాధించిన ప్రగతిని వివరిస్తున్నామన్నారు.



మెట్రో స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటం